వేసవిలో నో టెన్షన్..


కుళాయిల వద్ద నీరు పట్టుకుంటున్న మహిళలు

- నగరంలో తాగునీటి సరఫరాకు ముందస్తు ప్రణాళికలు..
- వర్షాకాలంతో సమానంగా రోజు విడిచి రోజు నీటి సరఫరాకు చర్యలు
- మూడు పంప్‌హౌస్‌ల నుంచి ప్రతిరోజూ 27 ఎంఎల్‌డీ నీరు పంపింగ్
- మార్చి మొదటి వారంలో ఆంధ్ర రిజర్వాయర్ నుంచి చంపావతిలోకి నీరు మళ్లింపు
- 2019 ఎన్నికలకు ముందు ఐదు రోజులకొకసారి నీటి సరఫరా

ప్రాంతం	: విజయనగరం కార్పొరేషన్
మొత్తం డివిజన్‌లు	: 50
నివసిస్తున్న జనాభా	: 3 లక్షలకు పైగా
నగరానికి నీటిని అందించే పంప్ హౌస్‌లు	: 3
ప్రతి రోజు పంపింగ్ చేస్తున్న నీరు	: 27 ఎంఎల్‌డీ
నగరంలోని మొత్తం రిజర్వాయర్‌లు సంఖ్య	: 40
నగరంలో పబ్లిక్ కుళాయిల సంఖ్య	: 491
వ్యక్తిగత కుళాయిల సంఖ్య	: 32,000

విజయనగరం: వేసవి వచ్చేసింది.. సూర్యభగవానుని ప్రచండ రూపం ప్రారంభమైంది. భూగర్భ జలాలు క్రమ క్రమంగా అడుగంటుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా కార్పొరేషన్ యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ముందస్తు ఆలోచనలతో సుమారు మూడు లక్షలకు పైగా జనాభా కలిగిన నగర ప్రజలకు రానున్న మూడు నెలల మండు వేసవిలో కూడా రోజు విడిచి రోజు నీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించింది. 2019 ఎన్నికలకు ముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా నగర ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడిన విషయం విధితమే. అనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటోంది. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో సాధారణ రోజుల్లోగానే వేసవిలో కూడా రోజు విడిచి రోజు కుళాయిల ద్వారా నీటి సరఫరా చేసే దిశగా చర్యలు ప్రారంభించారు.


మూడు పంప్‌హౌస్‌ల ద్వారా..

నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు నెల్లిమర్ల, రామతీర్థం, ముషిడిపల్లి రక్షిత మంచినీటి పథకాల నుంచి ప్రతిరోజూ 27 ఎంఎల్‌డీ నీటిని పంపింగ్ చేస్తున్నట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఆ మొత్తాన్ని నగరంలోని 40 రిజర్వాయర్‌లకు పంపింగ్ చేసి అక్కడి నుంచి కుళాయిల ద్వారా ఒక రోజు 25 డివిజన్‌లకు.. మరో రోజు 25 డివిజన్‌లకు నీటిని అందిస్తున్నారు. ఇందులో నెల్లిమర్ల, రామతీర్థం రక్షిత మంచినీటి పథకాల వద్ద 8 బావుల నుంచి 17 ఎంఎల్‌డీ నీటిని పంపింగ్ చేస్తుండగా... ముషిడిపల్లి వద్ద ఉన్న 10 బావుల నుంచి మరో 10 ఎంఎల్‌డీ నీరు పంపింగ్ అవుతోంది. ముషిడిపల్లి రక్షిత మంచినీటి పథకం నుంచి వేసవి అంతా నీటిని పంపింగ్ చేసేందుకు అవసరమైన నిల్వలు ఉండగా.. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నెల్లిమర్ల, రామతీర్థం రక్షిత మంచి నీటి పథకాలు ఉండే చంపావతి నదిలో నీటి నిల్వలు అడుగండిపోయాయి. దీంతో ఫిబ్రవరి 15న ఆంధ్ర రిజర్వాయర్ నుంచి 43 కిలోమీటర్ల దూరంలో గల చంపావతి నదిలోకి నీటిని మళ్లించగా.... మార్చి మొదటి వారానికి ఆ నీరు చేరుకుంది. ఆంధ్ర రిజర్వాయర్ నుంచి వేసవి మొత్తానికి 50 క్యూసెక్కులు నీటిని మళ్లించేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా పది లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు.

రోజు విడిచి రోజు..



మండు వేసవిలో నగర ప్రజలకు రోజు విడిచి రోజు కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. వేసవి ప్రణాళికలో భాగంగా అవసరమైన నిధులు ఖర్చు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. అంతేకాకుండా మూడు రక్షిత మంచినీటి పథకాల వద్ద నిర్వహణ పనులు చేపట్టనున్నాం. – ఎం. మల్లయ్యనాయుడు, కమిషనర్, విజయనగరం కార్పొరేషన్



కేఎల్‌పురం ప్రాంతంలో నూతన నిర్మించిన వాటర్ ట్యాంక్

అభివృద్ధి పథంలో విజయనగరం

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- 47 డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విజయనగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 47వ డివిజన్ ప్రాంతంలో రూ.17లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ పట్నాన పైడిరాజుతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్నా, లేకున్నా తాను మాత్రం ప్రజల మధ్యలోనే ఉంటానని చెప్పారు. గడిచిన 57 నెలల కాలంలో కార్పొరేషన్ హోదా దక్కించుకున్న విజయనగరంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. అదేవిధంగా డివిజన్ స్థాయిలో రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టామని తెలిపారు. నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోమారు అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

పొత్తుల కుట్రలను చిత్తు చేయండి..


పల్లిపేటలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు
- కొత్తూరులో ఉత్సాహంగా ప్రారంభమైన ఎన్నికల ప్రచారం
- హాజరైన ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు

నెల్లిమర్ల రూరల్: ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను శతశాతం నెరవేర్చి, ఓటు కోసం ప్రజల వద్దకి ధైర్యంగా వెళుతున్నామని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. సీఎం జగనన్నకు వస్తున్న ప్రజా మద్దతు చూసి భయపడుతున్న ప్రతిపక్షాలు పొత్తులతో జత కట్టి వస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీల కుట్రలను చిత్తు చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని అలుగోలు పంచాయతీ కొత్తూరులో 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబుతో కలిసి శనివారం ఉత్సాహంగా ప్రారంభించారు. ముందుగా కొత్తూరు జట్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం భారీ ర్యాలీగా కొత్తూరు, పల్లిపేట గ్రామాల్లో పర్యటించి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ.. గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను ప్రజలకు చెంతకు తెచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. దత్తపుత్రుడు పవన్ కల్యాణ్‌కు స్థిరత్వం లేదన్న విషయాన్ని మేధావుల వర్గమే చెబుతోందని, గత ఎన్నికల్లో పోటీచేసి రెండు చోట్లా ఓడిపోడాయని ఎద్దేవా చేశారు. అలాంటి వారికి ఓట్లు వేసి ఓటును వృథా చేసుకోవద్దని హితవు పలికారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన సీఎం జగనన్నకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు మాట్లాడుతూ.. ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసేందుకు మరో రెండు పార్టీలతో కలిసి చంద్రబాబు మళ్లీ వస్తున్నాడని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని కోరారు. జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయితే ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కార్పొరేషన్ల డైరెక్టర్లు రేగాన శ్రీనివాసరావు, మద్దిల వాసు, శ్రీనివాస్ పట్నాయక్, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, సర్పంచ్ అంబళ్ల కిరణ్, ఎంపీటీసీ సభ్యులు బొంతు పురుషోత్తం, రెడ్డి సత్యనారాయణ, చనమల్లు స్వాతి, నాయకులు జమ్ము అప్పలనాయుడు, మత్స శ్రీనివాసరావు, మహంతి శ్రీనివాసరావు, జనార్దనరావు, ఆల్తి ఆదినారాయణ, లెంక గోవింద, జమ్ము సత్తిబాబు, చనమల్లు తులసి, అక్కివరపు సూరప్పడు, తదితరులు పాల్గొన్నారు.

అమరజీవికి ఘనంగా నివాళులు..


నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా అధికారులు


పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ ఎం.దీపిక


అమరజీవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, తదితరులు

ఆంధ్ర రాష్ట్ర సాధనకు తన ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ఎస్పీ ఎం. దీపిక, ఏఎస్పీ అస్మాఫర్హీన్ అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియం, పోలీస్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమాల్లో డీఆర్ఓ అనిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి కె.సందీప్, డీఈఓ ఎన్.ప్రేమకుమార్, కలెక్టరేట్, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, ఏఆర్ డీఎస్పీ యూనివర్స్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ఆర్. రమేష్‌కుమార్, ఎన్. గోపాలనాయుడు, టి.భగవాన్, డీసీఆర్‌బీ ఎస్సై గణేష్, ఆర్ఎస్సైలు కె.వరప్రసాద్, బి.సూర్యనారాయణ, టి.రామారావు, తదితరులు పాల్గొన్నారు. – విజయనగరం అర్బన్, క్రైమ్

ఎనిమిది కేంద్రాల్లో పరీక్షలు

నెల్లిమర్ల: మండలంలోని ఎనిమిది కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ సూర్యనారాయణమూర్తి తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నెల్లిమర్ల మండలం, నగర పంచాయతీ నుంచి మొత్తం 1660 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. నెల్లిమర్ల బాలికల పాఠశాలలో 160 మంది, బాలుర పాఠశాలలో 170, బీసీ గురుకుల పాఠశాలలో 200, మొయిద పాఠశాలలో 280, రామతీర్థం పాఠశాలలో 220, అలుగోలు పాఠశాలలో 220, పారసాం పాఠశాలలో 120, సతివాడ పాఠశాలలో 290 మంది విద్యార్థులు పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేశామన్నారు.

ప్రయోగాత్మక విద్యతో ఉన్నత ఫలితాలు

- జేఎన్‌టీయూ (జీవీ) వీసీ వెంకటసుబ్బయ్య


మాట్లాడుతున్న జేఎన్‌టీయూ వీసీ వెంకటసుబ్బయ్య

డెంకాడ: ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రయోగాత్మక, పరిశోధనాత్మక విద్యాబోధనతో మంచి ఫలితాలు వస్తాయని జేఎన్‌టీయూ జీవీ వైస్ చాన్సలర్ డాక్టర్ వెంకటసుబ్బయ్య అన్నారు. మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో 16వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, స్వశక్తితో ముందడుగు వేయాలని సూచించారు. గ్లోబల్ టాలెంట్ అక్విజిషన్ జీఎం ఉదయకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉల్లాసమైన అభ్యాసం ఒక ఉత్తమ సాధన అని తెలిపారు. కళాశాల చైర్మన్ పి.మధుసూదనరావు, వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు, సెక్రెటరీ కె.శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, తదితరులు మాట్లాడారు. అనంతరం ఉత్తమ విద్యార్థులను, పీహెచ్‌డీ చేసిన అధ్యాపకులను సత్కరించారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ తమ్మినేని హరిబాబు, కేవీ నరసింహం, ప్లేస్‌మెంట్ డీన్ జి.ప్రకాష్‌బాబు, విభాగాధిపతులు ఎం.రాజన్‌బాబు, ఎ.రామారావు, కె.సుబ్బరామయ్య, ఆర్.రాజేంద్ర, సతీష్‌పూజారి, పి.దుర్గాశైలజ, జి.సతీష్, వి.వరప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంక్యుబేషన్ సెంటర్లది కీలకపాత్ర

- జేఎన్‌టీయూ జీవీ ప్రొఫెసర్ వెంకటసుబ్బయ్య


సత్కారం పొందుతున్న జేఎన్‌టీయూ జీవీ వీసీ ప్రొఫెసర్ వెంకటసుబ్బయ్య

విజయనగరం అర్బన్: విద్యార్థి నైపుణ్యాభివృద్ధిలో ఇంక్యుబేషన్ సెంటర్ కీలకపాత్ర పోషిస్తుందని జేఎన్‌టీయూ గురజాడ విజయనగరం (జీవీ) వీసీ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య అన్నారు. గాజులరేగ సీతం ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగానికి సంబంధించి బీఎస్ఎన్ఎల్ సహకారంతో ఏర్పాటు చేసిన బోస్ రీసెర్చ్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎస్ఎన్ఎల్ సంస్థతో కళాశాల ఒప్పందం చేసుకోవడంతో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ విశాఖ డీజీఎం డాక్టర్ ఎం.సత్యప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి, ఈసీఈ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీడీవీఏ నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ


లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి

భోగాపురం: ప్రతీ పేదవాడి ఇంట్లో వెలుగులు నింపేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగుతోందని అమటాం రావివలస సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి అన్నారు. మండలంలోని రావివలస గ్రామ సచివాలయంలో జగనన్న కాలనీల ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తుంటే టీడీపీ నాయకులు కోర్టుకు వెళ్లి ఆపేందుకు కుట్రలు పన్నడం సిగ్గుచేటన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి సీఎం జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నడుపూరి సత్యనారాయణనాయుడు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఈస్టర్ పర్వదినానికి ఏర్పాట్లు పూర్తి

విజయనగరం టౌన్: ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 31న ఆదివారం వేకువజాము నుంచి ప్రత్యేక ప్రార్థనలు, బైక్ ర్యాలీ, సువార్త ప్రచారాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అంబటిసత్రం వద్దనున్న ఏసు ప్రేమాలయం పాస్టర్ అలజంగి రవికుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక చర్చి ఆవరణలో ఈస్టర్ పండగకి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవుని పాపాలను ప్రాయశ్చిత్తం గావించేందుకే ఏసు మానవ రూపంలో అవతరించారన్నారు. కార్యక్రమంలో సువర్ణ, విక్టర్‌బాబు, అబ్రహం, కోరాడ నాగేశ్వరరావు, సూర్యనారాయణ, జాన్, వెనిస్టన్, మేరీ రత్నం, సునీత, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసు కవాతు

పూసపాటిరేగ: మండలంలోని పలు గ్రామాలలో ఎస్సై ఎ. సన్యాసినాయుడు ఆధ్వర్యంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు శనివారం కవాతు నిర్వహించారు. పూసపాటిరేగ, ఎరుకొండ గ్రామాల్లో నిర్వహించిన కవాతులో ఎస్సై మాట్లాడుతూ, ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరారు.

జీతాలు చెల్లించేందుకు హామీ

విజయనగరం ఫూల్‌బాగ్: ముసిడిపల్లి, రామతీర్థం, నెల్లిమర్ల మాస్టర్ పంప్‌హౌస్ కార్మికుల బకాయి జీతాలు చెల్లించేందుకు మున్సిపల్ కమిషనర్ మల్లయ్యనాయుడు హామీ ఇచ్చినట్లు సీఐటీయూ యూనియన్ నాయకుడు ఎ. జగన్ మోహనరావు తెలిపారు. కొన్ని రోజులుగా బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ సమ్మె చేస్తున్న పంప్‌హౌస్ కార్మికులతో మున్సిపల్ కమిషనర్ శనివారం చర్చలు జరిపారు. అనంతరం సీఐటీయూ నాయకుడు జగన్ మోహనరావు మాట్లాడుతూ, కమిషనర్ హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అప్పారావు, సన్యాసిరావు, గౌరి, శ్రీనివాసరావు, సత్యనారాయణ, రమేష్, రామ్మోహన్‌రావు, కృష్ణ పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే చర్యలు

విజయనగరం: రోడ్లపై ఎక్కడబడితే అక్కడ చెత్త వేస్తే చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మల్లయ్యనాయుడు అన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించి, పారిశుధ్య పనులపై ఆరా తీశారు. దాసన్నపేటలోని కొన్ని ప్రాంతాలను పరిశీలించి, దుకాణదారులతో మాట్లాడారు. రహదారులపై చెత్త పారబోస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో పారిశుధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు కనిమెల్లలో ఎన్నికల ప్రచారం

పూసపాటిరేగ: మండలంలోని కనిమెల్ల పంచాయతీలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కనిమెల్ల, కామవరం, అల్లాడపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

లాభాల కేంద్రాలుగా పీఏసీఎస్‌లు

విజయనగరం అర్బన్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను (పీఏసీఎస్‌ఏ) లాభాల తయారీ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కో ఆపరేటివ్ మేనేజ్‌మెంట్ సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎస్‌ఎల్‌ఎన్‌టీ శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక డీసీసీబీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, సహకార శాఖ మార్గదర్శకత్వంతో పీఏసీఎస్‌ఏలను బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా సహకార శాఖ అధికారి పి.రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ కె.జనార్దన, డివిజనల్ సహకార అధికారి, వివిధ పీఏసీఎస్ సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

గ్లకోమా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

విజయనగరం ఫోర్ట్: గ్లకోమా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆర్ఎంఓ ఎన్.సురేష్‌బాబు సూచించారు. స్థానిక సర్వజన ఆస్పత్రిలో శనివారం గ్లకోమా వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ రోగ లక్షణాలు ఉండి కొన్ని వ్యాధులు ఇబ్బంది పెడితే, లక్షణాలు లేకుండా కంటి చూపును తగ్గించే ప్రమాదకరమైన జబ్బు గ్లకోమా అని అన్నారు. కంటి వైద్యురాలు బి.సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పావని, ఎం.రమ్య, భార్గవి, అఖిల, బాలాజీ ప్రాణిగ్రాహి, ఎస్వీ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ఎల్లమ్మ జాతర

నెల్లిమర్ల రూరల్: సతివాడ ఎల్లమ్మ తల్లి జాతర ఆదివారం జరగనుంది. ఇందుకు సంబంధించిన ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సతివాడతో పాటు ఒమ్మి, తమ్మాపురం, ఆల్తిపాలెం, వల్లూరు, మల్యాడ, జోగిరాజుపేట, గుషిణి, అలుగోలు, బొప్పడాం, రామతీర్థం, తదితర 20 గ్రామాల నుంచి భక్తులు హాజరవుతారు. ఆదివారం సాయంత్రం సిరిమానోత్సవం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తొలేళ్లు

విజయనగరం టౌన్: సిరులిచ్చే తల్లి ఎల్లమ్మ తొలేళ్ల సంబరం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల వద్దనున్న ఎల్లమ్మతల్లి ఆలయంలో అర్చకులు చందక అప్పారావు, అగ్రపు సన్యాసిరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జొన్నగుడ్డిలో ఉన్న వనంగుడి నుంచి ముత్రాటలతో భారీ ఊరేగింపుతో చదురుగుడికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాన్ని విద్యుత్ అలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

భక్తిశ్రద్ధలతో పందిరిరాట

డెంకాడ: చింతలవలస ఐదో ఏపీఎస్పీ బెటాలియన్ వద్ద ఉన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి 40వ వార్షిక కల్యాణ మహోత్సవం సందర్భంగా శనివారం పందిరాట వేశారు. ఈ నెల 20న కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామన్నారు. పందిరాట కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఇంటింటి కుళాయి పనులకు శంకుస్థాపన


ఇంటింటి కుళాయి పనులకు శంకుస్థాపన చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి

భోగాపురం: జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అవ్వపేటలో ఏర్పాటు చేయనున్న ఇంటింటికీ కుళాయి పనులకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పట్నా తాతయ్యలు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు

- డీఎంహెచ్ఓ ఎస్. భాస్కరరావు


కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

విజయనగరం ఫోర్ట్: గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు అన్నారు. శనివారం స్థానిక జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో సీహెచ్‌సీ, ఏరియా ఆస్పత్రి, పీహెచ్‌సీల్లో పని చేసే గైనకాలజిస్టులకు హైరిస్క్ గర్భిణులకు అందించాల్సిన వైద్యసేవలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీపీ, సుగర్, హెచ్ఐవీ, క్షయ, మొదటి కాన్పు సిజేరియన్ వారిని హైరిస్క్ గర్భిణులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ అచ్యుతకుమారి, డాక్టర్ శీతల్‌వర్మ, డాక్టర్ రోహిణి, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ సిరి చందన, డెమో చిన్నతల్లి, డీపీహెచ్ఎన్ఓ మామిడి సత్యవతి, రత్నకుమారి పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలతో సృజనాత్మకత

నెల్లిమర్ల: వార్షికోత్సవాల్లో భాగంగా నిర్వహించే సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చని ఎంఈఓ సూర్యనారాయణమూర్తి అన్నారు. పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సంస్కృతీ, సంప్రదాయాల సంరక్షణకు సరస్వతీ శిశుమందిర్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి గొప్పదని కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పాఠశాల ప్రధానాచార్యులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవాసమితి ప్రతినిధి జగన్నాథరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రామాలయ వార్షికోత్సవం

విజయనగరం టౌన్: పట్టణంలోని ఉల్లివీధి కాళ్లనాయుడు రామమందిరంలో వార్షికోత్సవ పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యాలక్ష్మి గణపతి పీఠం చిన్న ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రధానార్చకుడు ఆరవెల్లి రామాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు సూర్యనారాయణచార్యులు, ఫణికుమార్ శర్మ, ఉదయ్‌కుమార్ శర్మలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కాళ్ల ప్రసాద్, ప్రశాంతి దంపతులు, భక్తులు, ధర్మకర్త పార్వతి పాల్గొన్నారు.